సద్వినియోగం చేసుకోవాలి

క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న సర్పంచ్ కేస్లీబాయి

బాలానగర్, అక్టోబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం యువతను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీకో తెలంగాణ క్రీడా ప్రాంగణా న్ని ఏర్పాటు చేసిందని, వాటిని యువత సద్వినియోగం చేసుకోవా లని సర్పంచ్ కేస్లీబాయి అన్నారు. శనివారం మండలంలోని తి రుమలగిరి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను ఆమె అందజేశారు. అలాగే మహిళలకు బతుకమ్మ చీరలను బీఆర్ఎస్ నాయకుడు జగన్‌నాయక్‌తో కలిసి సర్పంచ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు జగన్‌నాయక్, శ్రీశైలం, శ్రీకాంత్, గోపాల్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి రాఘ వేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం

బాలానగర్, అక్టోబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రా ల్లో నాణ్యమైన ఆహారంఅందిస్తున్నదని అంగన్‌వాడీ టీచర్ కమల అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ సెంటర్-1లో చిన్నారులకు బరువు, కొలతలను చూసినట్లు తెలిపారు. అంతకుముందు బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అంద జేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు, బాలింతలు, గర్భి ణులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

నృత్యం చేస్తున్న విద్యార్థులు

మిడ్జిల్, అక్టోబర్ 7 : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరా లను చేరుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఒకేషనల్ పారామెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండో సంవత్సరం విద్యార్థులు స్వాగతం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రణాళిక, పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు మహేశ్వర్, స్వేత, శివశంకర్, యాదగిరి, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

అర్థిక సాయం అందజేస్తున్న సీడీపీవో రాజేశ్వరి

హన్వాడ, అక్టోబర్ 7 : మండలంలోని నాయినోనిపల్లి 2వ అం గన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పని చేస్తున్న అనంతరమ్మ శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందా రు. విషయం తె లుసుకున్న సీడీపీవో రాజేశ్వరి వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట సర్పంచ్ చిన్న చెన్న య్య, సూపర్‌వైజర్లు సునిత, గీత, అంగన్‌వాడీ టీచర్లు విజయల క్ష్మి, రాఘవేంద్రమ్మ, జనకమ్మ, బీమమ్మ, కవిత పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్, అక్టోబర్ 7 : ఉపాధ్యాయ పరీక్ష (డీఎస్సీ) కోసం ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర శనివారం ప్ర కటనలో తెలిపారు. ఈనెల 13వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ వద్ద ఉన్న బీసీ స్టడీ సర్కిల్‌లో అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించా లని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో అవసరమైన స్టడీ మెటీరియల్‌తోపాటు గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నట్లు తెలి యజేశారు. వివరాల కోసం 08542-293790, 7416731371 నెంబర్లను సంప్రదించాలన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

◆ జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి

భూత్పూర్‌లో గృహలక్ష్మి లబ్ధిదారులతో జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి

భూత్పూర్, అక్టోబర్ 7 : పేదలకు సొంతింటి కలను నెర వేర్చడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సి పాలిటీ కేంద్రంలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన 308మంది లబ్ధిదారులతో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆమె ప్రొసీడింగ్‌లను అందజేశారు. అనంతరం ఆమె మాట్లా డుతూ గత ప్రభుత్వాలు పేదలకు ఆశ చూపించి, భ్రమ లో వదిలేశారని, కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు పేద ప్రజ లను మోసం చేసి గద్దెనెక్కారని ఆరోపించారు. సీఎం కేసీ ఆర్ స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.3లక్షలను మంజూరు చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ బిల్లులు దశల వారీగా ఇస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీడీవో మున్ని, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహగౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చంద్ర శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, బీఆర్ ఎస్ నాయకులు సత్యనారాయణ, గోప్లాపూర్ సత్యనారా యణ, వెంకట్రాములు, సర్పంచులు ఆంజనేయులు, వెంక టయ్య, ప్రియాంకరెడ్డి, పద్మాజక్కిరెడ్డి, శ్రీను, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలి

◆ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ

జడ్చర్లటౌన్, అక్టోబర్ 7 : విద్యార్థులు లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ అన్నారు. స్థానిక డాక్టర్ బీఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో శనివారం బీజెడ్సీ విద్యార్థుల స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. క్రమశిక్షణ, అంకితభావంతో ఉన్నతస్థానాలకు చేరు కొని తల్లిదండ్రులకు, కళాశాల కు మంచి పేరు తేవాలని సూచించారు.

అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, రమాదేవి, సదాశివయ్య, మంజుల, యాదయ్య, విజయ్‌కు మార్, మంజుల, నాగరాజు, రజని, విక్రమ్‌కుమార్, నీరజ, లత, మాధవి, పవన్, విఠల్, జగన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 7 : పట్టణ పరిధిలోని ఎదిర 4వ వార్డుకు చెందిన పుష్ప, స్వరూప, కళ్యాణ్, నరేశ్, ఉషన్న కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సంద ర్భంగా శనివారం 4వ వార్డు కార్యాలయంలో ఎదిర విశ్రాం త ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎదిరలో కేంద్ర ప్రభు త్వ శాఖలైన ఆర్మీ, రైల్వే, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉండ డం సంతోషంగా ఉందని తెలిపారు. కానిస్టేబుల్ ఉద్యోగా లకు ఐదుగురు ఎంపికావడంతో ప్రత్యేకంగా అభినందించా రు. కార్యక్రమంలో కౌన్సిలర్ యాదమ్మ, విశ్రాంత ఉద్యో గుల సంఘం నాయకులు ఎల్.రాములు, జి.రాములు, అజీజుల్లా, హన్మంతు, చెన్నయ్య, బచ్చన్న, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా విజయ్‌కుమార్

పాలమూరు, అక్టోబర్ 7 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌గా విజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన ఎంవీఎస్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా పని చేశారు. ఈ సందర్భంగా పీయూ వీసీ లక్ష్మీ కాంత్‌రాథోడ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ

బాలానగర్, అక్టోబర్ 7 : తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని సర్పంచ్ రాంరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ వద్ద బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నర్సింహులు యాదవ్‌తో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, అక్టోబర్ 7 : తెలంగాణ ప్రభుత్వం అందజే స్తున్న బతుకమ్మ చీరలను శనివారం మండలంలోని కోయి ల్‌సాగర్‌లో మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం మండల ఉపాధ్యక్షుడు శేఖర్, మార్కెట్ కమిటీ డైరె క్టర్ ఆంజనేయులు, నాయకులు రఘుచారి, విజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, అక్టోబర్ 7 : మండలంలోని మద్దిగట్లలో శని వారం ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి బతుకమ్మ చీరలను పంపిణీ చేశా రు. ఆయన మాట్లాడుతూ తెలం గాణ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడాలేని విధంగా రంజాన్, క్రిస్మమస్, దసరా పండుగలకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ చీరలను అందరికీ పంచడం గొప్పవర మని ఎంపీపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంకరెడ్డి, పంచాయతీ కార్యదర్శిగా గోపి, ఉపసర్పంచ్ పిట్టల శేఖర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

భూత్పూర్ : మద్దిగట్లలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి

దేవరకద్ర : కోయిల్‌సాగర్‌లో చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

బాలానగర్ : చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాంరెడ్డి